నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ఆదిలాబాద్

బుధవారం 25 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 25, 2023 | ADILABAD | పేజీలు : 12 PAGES

- ఉమ్మడి జిల్లాలో 1.53 లక్షల మంది రైతులకు లబ్ధి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొనడంపై కర్షకుల హర్షాతిరేకాలు



# 592 పోలింగ్ స్టేషన్లు.. 3,552 మంది సిబ్బంది..

## ఎన్నికల నిర్వహణకు అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు

- కేంద్రాల్లో వసతుల కల్పన.. రిటర్నింగ్ అధికారుల నియామకం

**ఆదిలాబాద్ జిల్లాలో** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలు ఉండగా.. 592 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా సమీప ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. వీటిలో కనీస సౌకర్యాలను కల్పించనున్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా అవసరమైన సిబ్బంది వివరాలను అధికారులు సేకరించారు. రెండు నియోజకవర్గాల్లోని ప్రిసైడింగ్ ఆఫీసర్, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇతర సిబ్బంది 3,552 మంది అవసరమవుతారని గుర్తించిన అధికారులు ఉద్యోగుల సమాచారాన్ని సేకరిస్తున్నారు.

- ఆదిలాబాద్, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ)

..మధ్యపేజీలో

### కేసీఆర్ సారును మరువం..



*భీంపూర్, అక్టోబర్ 24 : మా కుటుంబానికి గుట్టమీది టేక్డిరాంపూర్ శివారుల ఐదెకరాల రాళ్ల భూమి ఉన్నది. మా తాత, ముత్తాతల సంది పడీతుగానే ఉండేటిది. గా ఉమ్మడి సర్కారోళ్లు రైతుకు నయాపైసా ఇయ్యక, పెట్టుబడికి పైసలు ఎల్లక భూమి ఉన్నా ఎప్పుడూ గడ్డీ గాదంతోటే ఉండేటిది. ఎప్పుడయితే సీఎం కేసీఆర్ అచ్చిండ్రో గప్పటినుంచి మా బతుకులు మారినయ్. రైతుబంధు షురూ అయినంకనే మా పల్లెల అందరూ గుంట సుత ఇడిసి పెట్టకుండా సాగుచేస్తున్నరు. నాకు ఏడాదికి రూ.50 వేలు అస్తున్నయ్. మల్లా గెలిస్తే ఏడాదికి ఎకరాకు రూ.16 వేలు ఇస్తనని సీఎం కేసీఆర్ సారు మొన్న చెప్పిండు. గిట్లయితే మా ఊళ్లో అంతా ఆయనే మల్లా రావాలె అంటున్నరు. గింత మంచి పనులు జేస్తున్న కేసీఆర్ సారునెందుకు మరుస్తం..*

- కుడిమెత లక్ష్మణ్, టేక్డిరాంపూర్

‘రైతు ఆత్మబంధు’వు బీఆర్ఎస్

# రూ.16,000

## యేడాదికి ఎకరాకు ‘రైతుబంధు’ సాయం

**స్వతంత్ర భారతావనిలో** ఏ నాయకుడు ఊహించని, సాహసం చేయని పథకం ఏదైనా ఉందంటే అది ‘రైతుబంధు’గా చెప్పొచ్చు. సువిశాల భాతరదేశంలో తెలంగాణ రాష్ట్రం మినహా ఏ రాష్ట్రం అమలు చేయని స్కీం. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ముందు వ్యవసాయం చేయాలంటే ఏడుపొచ్చేది. ఏ షావుకారి దగ్గరికో, వడ్డీ వ్యాపారి దగ్గరో అప్పు చేస్తే పంటంతా ఆయనకే ఇచ్చేయాల్సి వచ్చేది. అటువంటి పరిస్థితిలో సీఎం కేసీఆర్ రైతన్నకు పెట్టుబడి సాయం అందించాలని తలంచారు. మే 10, 2018 సంవత్సరం నుంచి ఇప్పటివరకు నిరంతరాయంగా కొనసాగిస్తూ వస్తున్నారు. ఐదున్నరేండ్లలో పదకొండు విడుతలుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా అందించారు. ప్రస్తుతం ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ.5 వేల చొప్పున యేడాదికి రెండు విడుతలుగా అంటే రూ.10 వేలు బీఆర్ఎస్ సర్కారు అందిస్తున్నది. దీనిని తాజాగా రూ.16 వేలకు పెంచుతామని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపర్చారు. మొదటి యేడాది రూ.12 వేలు పెంచి.. ఐదేండ్లలో క్రమంగా రూ.16 వేలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. రైతును రాజుగా మార్చి.. రైతన్నల గురించి వినూత్న, విప్లవాత్మక, మహత్తర పథకాలను ప్రవేశపెడుతున్న సీఎం కేసీఆర్‌కు రైతన్నలు జేజేలు పలుకుతున్నారు.

- మంచిర్యాల, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

.. మధ్యపేజీలో



నిర్మల్ అర్బన్: రావణాసుర దహనాన్ని వీక్షిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

.. లోపలి పేజీల్లో



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో దసరా సందర్భంగా రావణ దహనం

# అంబరాన్నంటేలా దసరా సంబురాలు

- ఊరూరా ఘనంగా వేడుకలు
- భక్తిశ్రద్ధలతో శమీ , ఆయుధ, వాహన పూజలు
- ఆకట్టుకున్న ‘రామ్‌లీల’లు
- పాల్గొన్న మంత్రి అల్లోల, విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమవారం దసరా సంబురాలు అంబరాన్నంటాయి. ఆలయాల్లో పూజలు చేశారు. భక్తి శ్రద్ధలతో శమీ పూజలు నిర్వహించారు. ఆయా పోలీస్ స్టేషన్లలో ఆయుధ, వాహనాల పూజ జరిపించారు. రాత్రివేళ నిర్వహించిన రాంలీలా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రావణుడి బొమ్మల దహనంతో వేడుకలు ముగిశాయి. నిర్మల్‌లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మందమర్రిలో విప్ బాల్కసుమన్, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, జోగు రామన్న పాల్గొన్నారు.



పుపర్ల రాహిత్య(ఫైల్)



తరాల సాత్విక(ఫైల్)

## బతుకమ్మ ఆడేందుకు వెళ్తుండగా..

- గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు బాలికలు మృతి
- జన్నారం మండలం చెక్కపెల్లి కుంటవద్ద రోడ్డు ప్రమాదం

..2లో